# మానేరు రివర్ ఫ్రంట్‌పై ఉన్నత స్థాయి సమీక్ష




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 30 మార్చి, 2026 | పేజీలు :08

# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**ఏప్రిల్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నావిజయవంతం చేయాలి**

**జిల్లా కార్మిక సంఘాల జాయింట్ సమావేశం పిలుపు**

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలని జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. తమ డిమాండ్ల పరిష్కారానికై దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం రోజున పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కామ్రేడ్ ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం కు ఐ ఎన్ టీ యూసీ భూమల చందర్.. ఏఐటీయూసీ కడారి సునీల్, సిఐటియు ఏ ముత్యం రావు,టియుసిఐ తోకల రమేష్..ఐ ఎఫ్ టి యు బి అశోక్ లు హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన పెద్దపల్లి జిల్లాలో ఆల్ డిపార్ట్మెంట్లు, కంపెనీలు కార్మ ణాలు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్ ,సింగరేణి. అన్ని మండల కేంద్రాలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడుల ను. అమలు చేయడం లేదని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికీ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసుకొని కార్మిక వర్గాన్ని ఆదుకొని కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సిపెల్లి రవీందర్,ఈసంపల్లి రాజేందర్, ఈదునూరి రామకృష్ణ,ఐ రాజేశం, రాజేశ్వరరావు, ఎడ్ల రవికుమార్, మట్ల సమ్మయ్య, చింతల శేఖర్..తదితరులు పాల్గొన్నారు.





# నృత్య కళలను కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** నేటీ అధునిక కాలంలో తెలుగు సంస్కృతిని, శాస్త్రీయ, జానపద నృత్య కళలను కాపాడుకోవల్సిన భాధ్యత మన అందరి పై ఉందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరంలో ఆదివారం భగత్ నగర్ హరిహర అయ్యప్ప దేవాలయంలో కార్పొరేటర్, నృత్య కళాకారిణి చొప్పరి జయశ్రీ ఆద్వర్యంలో నాట్య శిక్షణ పొందిన విద్యార్థులకు గజ్జ పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నటరాజ స్వామీకి మేయర్, డిప్యూటీ జ్యోతి ప్రజ్వలన చేసి గజ్జె పూజను ప్రారంభించారు. శాస్త్రయ నృత్యం నేర్చుకున్న విద్యార్థినిలు తొలి ప్రదర్శన కు ముందు నటరాజ స్వామీ వద్ద గజ్జె పూజ చేసి, గురువు నాట్య కళాకారిణి చొప్పరి జయశ్రీ ఆశీర్వాదం తీస్కున్నారు. లలిత కళలో శిక్షణ పొందిన విద్యార్థినిలను మేయర్, డిప్యూటీ మేయర్లు అభినందించారు. అనంతరం నృత్య విద్యార్థుల నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ను కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శాస్త్రీయ నాట్య కళలకు నేటికీ ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాన్ని చాటి చెప్పేవి లలిత కళలని అన్నారు. నేటి ఆధునిక కాలంలో నృత్య కళలను కాపాడుకొవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశ్రీ, వేణు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్మల్ గుట్టలపై రాగాలు పలికే

# అరుదైన రాళ్లు గుర్తింపు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా గుట్టలపై పలుచోట్ల రాగాలు పలికే అరుదైన రాళ్లను గుర్తించినట్లు ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకుడు తుమ్మల దేవరావు తెలిపారు. ఈ రాళ్లను అరుదైన భూ భౌతిక వారసత్వంగా సంరక్షించాల్సిన అవసరం ఉందని అయన అభిప్రాయడ్డారు. సానికులు వీటిని ''కంచు బండలు''గా పిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే, సుమారు 66 మిలియన్ సంవత్సరాల కిత్రం ఏర్పడిన సమయంలో, దక్కన్ పీఠభూమిలో అగ్నిపర్వత విస్ఫోటనాల వల్ల పైకి వచ్చిన లావా గట్టిపడి బసాల్ట్ శిలలుగా మారింది. ఈ ప్రక్రియలో ఏర్పడిన కొన్ని శిలలు ఘన నిర్మాణం కారణంగా శబ్ద తరంగాలను ప్రత్యేకంగా ప్రతిధ్వనింపజేస్తాయి. ఇటువంటి శిలలను శాస్త్రియంగా లిథో ఫోన్స్ అని పిలుస్తారు. ఈ రాళ్లను మరొక రాయితో లేదా పని ముట్లతో కొట్టినప్పుడు కంచు మ్రోగినట్లుగా మధురమైన స్వరాలు వినిపిస్తాయి. అందువల్ల ఇవి రింగింగ్ స్టోన్స్ లేదా రాగాలు పలికే రాళ్లుగా ప్రసిద్ధి చెందాయి. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇటువంటి రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా జ్ఞాన సరస్వతి ఆలయం బాసర వద్ద వేద శిల గా పిలువబడే రాయి కూడా ఇలాంటి స్వరాలు పలికే బసాల్ట్ శిలగా భావిస్తున్నారు. అదేవిధంగా నిర్మల్ ఖిల్లా గుట్ట పశ్చిమ వైపున ఉన్న రాళ్ల శ్రేణిలో ఒక పెద్ద రాయి కూడా స్వరాలు పలికే లక్షణం కలిగి ఉం ది. అయితే ఆ ప్రాంతానికి చేరుకోవడం ప్రమాదకరంగా ఉం డటంతో ప్రజలు సాధారణంగా చేరుకోలేకపోతున్నారు. తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఉ న్న ఈ అరుదైన రాళ్లను జియో హెరిటేజ్ స్పా ట్‌గా అభివృద్ధి చేసి సం రక్షింంచాలని తుమ్మల దేవరావ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రత్యేక శిలలు నిర్మల్ జిల్లా చారిత్రక, భౌగోళిక ప్రాముఖ్యతను మరింతగా వె లుగులోకి తీసుకువస్తాయని ఆయన తెలిపా రు. ఈ క్షేత్ర పర్యటనలో నేరెళ్ల హన్మంత్, అబ్బిడి రాజేశ్వర్‌రెడ్డి, దొంతుల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగూడ గ్రామంలో నెలరోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ సౌకర్యాలు ఉన్నప్పటికీ ట్యాంకులో నీరు నింపకపోవడం వల్ల సమస్య మరింత జటిలమైంది. మిషన్ భగీరథ పథకం ద్వారా అందాల్సిన తాగునీరు అందకపోవడంతో మహిళలు, వృద్ధులు రోజువారీ అవసరాల కోసం దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతుందనే ఆందోళన గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులను, మిషన్ భగీరథ సిబ్బందిని పలుమార్లు సంప్రదించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంకులో నీటి సరఫరా పునరుద్ధరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# దుబ్బగూడలో నెలరోజులుగా తాగునీటి ఎద్దడి



# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌కు నంది అవార్డు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. సామాజిక, పత్రిక సేవా రంగంలో చేసిన కృషికి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోతెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2026 భాగంగాతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న, ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్, ముఖ్యఅతిథి శాంతి కృష్ణ ఆచార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నందం చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయపురస్కారాల ప్రదానోత్సవంకరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, సామాజికవేత్త, సహాయ సలహాదారు గూట్ల రాజ మల్లయ్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ సినీనటి గుంటుక రాధిక, కిరణ్ కుమార్, అద్దంకి నాగరాజు, వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొడిచెట్టి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా పచ్చునూరి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడిగా పచ్చునూరి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడిగా అనుమల్ల సత్యంతో పాటు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘం సంక్షేమానికి పాటుపడతానన్నారు. కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, వాసాల రమేష్, వల్లాల క్రిష్ణహరి, ఎలిగేటి తిరుపతి, దండె రాజయ్య, ఎన్నం మునీందర్, దూన రాము, దండె రాజయ్య, ఎన్నం మునీందర్, దూస రాము, బోగ హరికిషన్, వల్లాల నగేష్, మంచికట్ల విఠల్, మల్లేశం, నాగభూషణం, దండె లింగన్న, సిరిపురం ఆనందం తదితరులున్నారు.

## రాజకుమార్‌కు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** పట్టణానికి చెందిన టంగుటూరి రాజ్ కుమార్ తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక సేవ రంగములో తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డు అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2026 భాగంగాతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద, సినీనటి గుంటుక రాధిక, కాసుల కిరణ్ కుమార్, అద్దంకి నాగరాజు, వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొడిచెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ప్రాంతంలో కరాటే విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమంలో భాగంగా విక్టరీ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టిపిసిలో కరాటే బెల్టుల ప్రధానోత్సవం నిర్వహించారు. రామగుండం, ఎన్‌టిపిసి, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన 160 మంది విద్యార్థులు పలు కరాటే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, సాధన, నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. అర్హత సాధించిన విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా కరాటే బెల్టులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. కరాటే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్య పరిశీలనాధికారి రంగు మల్లిఖార్జున్‌గౌడ్, వివిస్కెఎఐ అధ్యక్షుడు కోమాకుల సదాశివుడు, కరాటే భారత సంస్థ రాష్ట్ర కార్యదర్శి మల్యాల రామస్వామి, 30వ డివిజన్ కార్పొరేటర్ అసిఫ్‌పాషా, ఒకటో డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ మమతా కుమారస్వామిలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి పోలీసు అధికారి ఉదయ్, ప్రత్యేకశాఖ అధికారి రామకృష్ణ, వైద్యులు గోపికాంత్, బిల్డర్ మహేందర్, సురేష్, బోయపోతు రాము, ముక్కెర చంద్రశేఖర్, రమేష్, ఓర్సు లక్ష్మ ణ్, నవీన పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీ కౌన్సిల్‌కు సన్మానం



**ప్రజాపక్షం/చొప్పదండిః** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి ఆధ్వర్యంలో మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను , కౌన్సిలర్లను స్థానిక అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆదివారం ఆత్మీయ సన్మానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చొప్పదండి మున్సిపల్‌లోని 14 మంది కౌన్సిలర్లను ఘనంగా శాలువాలు, అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి ఆల్ ఇండియా అంబేద్కర్ యవజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్, పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటు, ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్. సన్మాన గ్రహీతలుగా చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్, కనమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యామర్, గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడఖ్ తదితరులున్నారు.

## మహిళల సాధికారత,ఆర్థికాభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టాలి




**ప్రజాపక్షం/కరీంనగర్:** మానవ సమాజంలో సృష్టికి మూలమైన మహిళలను చిన్న చూపు చూస్తే ఊరుకునేది లేదని, మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి కొట్టె అంజలి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గూడెం లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో కూడా మహిళల పట్ల వివక్ష పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు,చట్టాలు నిస్పక్ష పాతంగా పాలకులు అమలు చేయాలని, మహిళలను అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడానికి పాలక ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ఎప్పటికప్పుడు మహిళల్లో ధైర్యాన్ని కల్పించాలని, మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ను అమలు చేయాలని, వారికి ప్రాధాన్యత కల్పించి మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలన్నారు. మహిళలు అధికారిక పదవుల్లో ఉన్నప్పటికీ పురుషుల పెత్తనం కొనసాగుతుందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని, సమాజంలో నేటికి మహిళలపై అత్యాచారాలు,హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించడానికి చట్టాలను పకడ్బందీగా అమలు చేసి బాధిత మహిళలకు న్యాయం చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు వేగవంతం అవుతున్న తరుణంలో కూడా వరకట్న వేధింపులు జరగడం దారుణమని, అత్యాచారాలకు గానీ, వేధింపులకు గానీ ఎవరైనా పాల్పడితే మహిళలు ధైర్యంగా ప్రతిఘటించాలని గూడెం లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టె అంజలి,నాయకురాళ్లు నక్క కేతవ్వ ఎలిశెట్టి భారతి, కందుకూరి గుమ్మడి సుజాత, రజిత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** గుండె పోటుతో మృతి చెందిన నేరేళ్ల రంజిత్ కు ఘన నివాళి అర్పించిన, బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల రంజిత్ 32 సం. రాలు ఆదివారం ఉదయం గుండె పోటు తో మృతి చెందగా మృతునికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులో నేరెళ్ల రంజి మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అని, మృతిని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, గంగారపు ప్రశాంత్, గంగారపు తిరుపతి, అంబాల చంద్రయ్య, అంబాల రామ్మూర్తి, గంగారపు వెంకటేష్ ప్రవీణ్, సురేష్ , రహ్మాన్ పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం లోని గడ్డివానిపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి గడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని గ్రామంలో 145 పైగా పశువులకు టీకాలు వేశారని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు పశు వైద్యాధికారి విజేందర్ రావు తో పాటు పాడి రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల కోసం నేడు అసెంబ్లీ ముట్టడి

**ప్రజాపక్షం/రామడుగు:** గ్రామాల అభివృద్ధి కోసం 2019 నుండి 2023 వరకు అహర్నిశలు కృషి చేసిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేస్తున్నట్లు మాజీ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు పంజాల ప్రమీల జగన్ మోహన్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి సర్పంచులు అప్పుల పాలై ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయినప్పటికీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయడంలో వివక్ష చూపడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. నేడు జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బొల్లబత్తిని బిక్షపతి ఇటీవల మరణించగా ఆదివారం చొప్పదండి బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు సింహాచలం ప్రభాకరచార్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయంతో పాటు ఇరవై ఐదు కిలోల బియ్యం బస్తాను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ లక్ష్మీ పతి, మహేందర్, బిక్షపతి, ఆత్మీయ బంధువులు, మాత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొడిగె చంద్రశేఖర్ గౌడ్ తదితరులున్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అరైవ్ అలైవ్ ఫేజ్03 కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి విచ్చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, 5 మందిని కటారాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేయడం జరిగింది.ల్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని



సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత పై, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.

# గౌడ జన హక్కుల కోసం పోరాటం చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపలి:** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు, జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు.ఆదివారం పెద్దపల్లి పట్టణ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో గెలుపొందిన సుమారు 206 మంది సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,కార్పొరేటర్లు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు, 56 మంది జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన టాడీ టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రప్రభుత్వం అమలు చేసే దిశగా సంఘాల కతీతంగా గీత కార్మికుల కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. 30 నెలల నుండి గీత కార్మికులకు తాటి చెట్టుపై నుంచి మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు పరిహారం అందించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బం



దుల పాలవుతున్నాయని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, రాజమౌళి గౌడ్, నిర్వాహకులు జాగిరి అంజన్ కుమార్, బాలసాని ఈశ్వర్ గౌడ్, బాలసాని పరశురాముడు గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, భూషణ వేణు సురేష్ గౌడ్, బాలసాని వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అన్యాయం చేయొద్దు

**ప్రజాపక్షం/రామగిరి :** కల్వచర్ల గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విడుదల చేసిన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిగా వినియోగించాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి తెలిపారు.గ్రామంలో అత్యవసర అవసరాలు ఉన్న అనేక ప్రాంతాలు ఉన్నప్పటికీ,వాటిని పక్కనబెట్టి కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం నిధులను మళ్లించడం సరైన విధానం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఎన్నో ఏళ్లుగా కల్వచర్ల గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు ఉన్న 20–30 అడుగుల వెడల్పు రహదారిని, కొత్తగా ఏర్పడే గ్రీన్ ఫీల్డ్ రోడ్‌కు అనుసంధానంగా చేసి అభివృద్ధి చేస్తే గ్రామానికి మరింత ప్రయోజనం ఉంటుందని భావించి, దాని కోసం నిధులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అయితే ప్రస్తుతం ఆ రహదారిని కేవలం 12 ఫీట్ వెడల్పుతో, ఇట్టి ప్రాంతంలో అత్యవసరంగా నిర్మించడం గ్రామ భవిష్యత్తుకు అనుకూలం కాదని, ఇది ప్రజల ఆశలను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.జనాభా పెరుగుతున్న దృష్ట్యా, ఈ రహదారి భవిష్యత్తులో గ్రామానికి కీలకంగా మారే అవకాశం ఉందని, అందుకే ప్రణాళికాబద్ధంగా విస్తృతంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, గ్రామంలో ఇంకా రహదారి సౌకర్యం లేని అనేక ప్రాంతాలు ఉన్నాయని ముఖ్యంగా ఎస్సీ కాలనీలో అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఆ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు.కొంతమంది వ్యక్తులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాల్లో మంత్రి పేరు వాడుకుని ఆయనను బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవ మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒర్రె సదయ్య,వార్డు సభ్యులు గోనె రాము, కాటా అనవేన మొగిలి,బూడిద రాజేందర్, రొడ్డ సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల మల్లేష్ గౌడ్,సురం లక్ష్మణ్,పడాల ప్రసాద్ పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఓ నాయకుడు బెదిరింపులు..?

**ప్రజాపక్షం/ముత్తారం:** ప్రస్తుతం ముత్తారం మండల విద్యాధికారిగా పనిచేస్తున్న ఆ అధికారిని ఓ పార్టీకి చెందిన బడా నాయకుడు తనకు తానుగా ఈ మండలం నుండి వేరే మండలం కు బదిలీపై స్వచ్ఛందంగా వెళ్లాలంటూ బెదిరిస్తున్నట్లు సమాచారం ?పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఒక నాయకుడు మండల విద్యాధికారిని ఈ మండలం నుండి తణుకు తానుగా స్వచ్ఛందంగా వేరే మండలానికి బదిలీపై వెళ్లిపోవాలంటు గత కొద్దిరోజుల నుండి బెదిరించినట్లు విశ్వసనీయం సమాచారం.? ఇదే విషయంపై మండల విద్యాధికారి కి ప్రజాపక్షం దినపత్రిక విలేకరి వివరణ కోసం చరవాణి ద్వారా సంప్రదించగా వారు అందుబాటులోకి రాలేదు.

## కళలు, కళాకారులు భగవత్ స్వరూపులు



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** కళలు, కళాకారులు భగవత్ స్వరూపులని ప్రముఖ వేద పండితుడు నంబి నర్సింహా చార్య కౌశిక పేర్కొన్నారు. జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కళాశ్రీ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన, విశిష్ట ప్రతిభావంతులైన ప్రముఖులకు కళాశ్రీ ఉగాది పురస్కారాలను ప్రధానం చేశారు. యూట్యూబ్ ఫేంలు కోడి శ్రీను, రూప, పోషవ్వ, హాస్యవల్లరి మల్లేష్, ఒగ్గు కథ గాయకులు అభి, దేవేందర్, కృష్ణవేణి తదితరులు పాటల విభావరి ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో కళాశ్రీ గుండేటి రాజు, అయిత అనిత, రుద్రంగి గోపాల కృష్ణ, టివి సూర్యం, రాజు, వెంకట రమణ, సరోజన, జమున, శ్రీలక్ష్మి, కవిత, గంగాధర్, మహేందర్, బేబిరాణి, ఉమారాణి, శ్యామల, శ్రీను, సంగీత, పద్మ, సవిత, భాగ్యలక్ష్మి, రచన, ప్రభాకర్, ఆమర్‌నాథ్ రెడ్డి, ఆనంద రావు ,నాగరాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వినూత్న ఆలోచనకి శ్రీకారం చుట్టిన రాకేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** కోతుల బెడదను ఎలాగైనా తరిమి కొట్టాలని ఉప సర్పంచ్ ఒక వినూత్నన ఆలోచన చేశారు తనే స్వయంగా ఎలుగుబంటి వేషధారణలో మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ కోతుల బెడద నుంచి గ్రామాన్ని రక్షించేందుకు గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ ఎలుగుబంటి వేషధారణలో రంగంలోకి దిగారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో కోతుల సమస్య పెరగడంతో వినూత్న ఆలోచనకి శ్రీకరం చుట్టారు ఎలుగుబంటి వేషం వేసుకొని గ్రామంలో తిరుగుతూ కోతులను పరిగెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడద వలన గ్రామ ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ విధంగా చేయటం వలన కోతుల బెడద నుండి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలియజేశారు. ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ చేసిన ఈ వినూత్న ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మద్ది పెద్ద రాజయ్య, కందుకూరి ప్రభాకర్, అలిశెట్టి మధుకర్, తొడేటి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శుక్రవారం పల్లి లో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, ఉపసర్పంచ్ దొంతుల రాకేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను గ్రామంలో 100 శాతం పూర్తి చేస్తామన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ఈజిఎస్ నిధుల ద్వారా పది లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు.తాళ్లపల్లి కుమార్,వార్డు సభ్యులు దాంపల్లి సారయ్య,కోమల తిరుపతి,కళావేనా దేవరాజ్,నాయకులు సొల్లాలా సారయ్య, రాజయ్య బుర్ర మధుకర్ తోపాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ బాస శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. కోరుట్లపటానికి చెందిన ఆలేన్ విజన్ సెంటర్ కు చెందిన డాక్టర్ ఎండి షబ్బీర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మందిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కొంతమందికి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని గల మాతా శిశువు కంటి ఆసుపత్రికి 15 మందిని రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, వి డి సి చైర్మన్ రాజేశుని భూమన్న, మునిగంటి శ్రీనివాస్,రాజేశుని మధు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ పరీక్షలు విజయవంతం



**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాలలో సెర్ప్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓపెన్ స్కూల్ సంస్థ (ఎన్ఐఓఎస్) పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు ఏపీఎం అల్లెశంకర్ అన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల నెలవారీ సమావేశాలలో ముందస్తు అవగాహన కల్పించి,జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పరీక్షలను సక్రమంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, సెర్ప్ సిబ్బంది, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,మండల సమాఖ్య అకౌంటెంట్, ఆపరేటర్,గ్రామ సంస్థ సహాయకులు,స్వయం ఉపాధి ప్రోత్సాహక బృంద సభ్యులు, బ్యాంక్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అయోధ్యలో రామమందిర నిర్మాణం సాధ్యంది

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ సబర్మతి యూత్ అధ్యక్షులు వేల్పుల రాము పాల్గొని ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వేల్పుల రాము మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శ పారయమైన మహనుభావుడు ఆయన మనకు ఇచ్చిన గొప్ప వరం రాజ్యాంగం భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానత్వం స్వేచ్ఛ, విద్యా,హక్కులు కల్పించారు.ఏ వర్గానికి చెందిన వారైనా సమానంగా జీవించే హక్కు ఉందని స్పష్టం చేశారు.ఇప్పుడున్న మన బాధ్యత ఏమిటంటే కుల వివక్షణ పూర్తిగా తొలగించడం ప్రతి ఒక్కరికి విద్య అందించడం పరస్పరం గౌరవం, సహనం పెంచుకోవడం సమానత్వాన్ని ఆచరణలో పెట్టడం అంబేద్కర్ ఆశయాలను మనం పాటిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అందులోని ఆర్టికల్స్ వల్లే 2024లో అయోధ్యలో రామ మందిర నిర్మాణం చట్టబద్ధంగా సాధ్యమైందని ఆయన కొనియాడారు.యువత ఉన్నత చదువులు చదివి అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ మార్పు రావాలన్నా అది రాజ్యాంగం ద్వారానే సాధ్యమని అంబేద్కర్ దూరదృష్టిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ యూత్ అధ్యక్షులు, వేల్పుల రామ్, గొల్లపల్లి వెంకటేష్, పొలగాని ఉమేష్, పడాల సుద



ర్శన్,ఆవుల సాయి, కట్ల రవి,బొండ్ల రాజశేఖర్,జేరిపోతుల రాకేష్,8వ వార్డు సభ్యులు ఆవుల చందు,వేల్పుల మహిపాల్, బోడపట్ల రాజ్ కుమార్, ముత్త వినిల్, అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఘనంగా ఎడ్ల బండ్ల పోటీలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండి పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీలలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్ల బండ్లు పోటీలో పాల్గొనగా కర్ణమామిడి గ్రామానికి చెందిన మితన్స్ గౌడ్ మొదటి బహుమతి గెలుపొందగా వారికి ఆలయ కమిటీ తరుపున రు 20,016 /రెండవ బహుమతి శ్రీ తాళ్లగట్టు ఆంజనేయ స్వామి వారికి ఆలయ కమిటీ తరుపున రు 15016/, మూడవ బహుమతి బచ్చల జ్ఞానవిక (జగదేవ్ పేట ) గెలుపొందగా వారికి ముత్యాల స్వామి మల్లన్నపేట ఉప సర్పంచ్ రూ 10016/ నగదు బహుమతిగా అందజేశారు .పోటీలకు వచ్చిన వారికి టిఫిన్స్ చల్లని నీరు అందించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం గెలిసిన ఓడిన ఎవరు బాధ పడకండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి ,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు



అలాగే ఎడ్ల బండి నిర్వాహక కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

## టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి కార్యకర్తలు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగరవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం,అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం ప్హార్టీ అని, సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్ళునినదించిన విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు.టిడిపి ఆవిర్భావ దినోత్సవం అంటే తెలుగు వారి ఇంటి పండగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోర గణేష్,మహమ్మద్ సాయాబు హుస్సేన్,బొల్లారపు రాజేశం,కల్లెడ రాజరెడ్డి,ఎండి మునీర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మహిళా అక్షరాస్యత పరీక్షల నిర్వహణ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత పరీక్షలు అధికారికంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షా సరళిని స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం సభ్యురాలు అక్షర జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, కనీసం సొంతంగా సంతకం చేసే స్థాయికి ఎదగాలని కోరారు. మహిళలు అక్షరాస్యులైనప్పుడే బ్యాంకు లావాదేవీలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో తమ పనులను స్వయంగా చేసుకోగలరని, తద్వారా ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధించవచ్చని తెలిపారు. గ్రామంలోని ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు విద్యావంతులైతేనే కుటుంబంతో పాటు గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరాస్యత పెంపు కోసం ఉల్లాస్ కార్యక్రమం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని 27 గ్రామాల్లో స్వశక్తి మహిళలకు ఆదివారం ,ఉల్లాస్ సామర్థ్య అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు.మండలంలోని శ్రీరాములపల్లి ,గొల్లపల్లి లోని పరీక్ష కేంద్రాన్ని పిడి.డి ఆర్ డి ఓ రఘువరన్ సందర్శించి పరీక్ష నిర్వహిస్తున్న తీరును పరిశీలించి .సంఘ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.వయోజన విద్యను ప్రోత్సాహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు అభ్యాసకుల నుండి మంచి స్పందన లభించింది అన్నారు . అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న మహిళ గ్రామ ఐక్య సంఘాల భవనాలను పరిశీలించి భవనాలను తొందరగా పూర్తిచేయాలని ఆదేశించారు . గొల్లపల్లి ఏపిఎం అభ్యాసకులు పరీక్ష రాస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు .చదవడం ,రాయడం ,ప్రాథమిక గణితంలో సామర్థ్యాన్ని పరీక్షించే ఈ పరీక్షలు విజయవంతంగా జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో ,ఏపిఎం ఐ బి గంగాధర్,ఏ పి ఎం రమాదేవి ,సీసీలు గంగాధర్ ,మహేష్ ,శ్రీనివాస్,మల్లేశం ,ఏఎంసి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ లు ,వివో ఏ లు ,వివో అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## గోపూజ సంరక్షణ కార్యక్రమానికి ఆహ్వానం



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో మంగళవారం రోజున హిందూ సమ్మేళనం వారి ఆధ్వర్యంలో ఆద్యాత్మిక మహోత్సవం, గోపుజా సంరక్షణ కార్యక్రమం గ్రామంలో ఉన్న శ్రీ రామాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం మరియు హనుమాన్ దీక్షపరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని పుర వీధుల గుండా డీజే తో పాటు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం భూపతి పూర్, కొత్తపేట, మూటపెల్లి, ఒడ్డెర కాలని గ్రామాల్లో హనుమాన్ దీక్ష స్వాములను ఆయా గ్రామాల ప్రజల ను ఆహ్వానించి కార్యక్రమంలో అందరూ పాలు పంచుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మొదటగా సామూహిక భజన కార్యక్రమాలు తరువాత హాజరైన భక్తుల చే గోపూజ కార్యక్రమం సంరక్షణ తదుపరిశ్రీ హనుమాన్ చాలీచా పారాయణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిలేని రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల గోనె గుర్రు మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతిరావు, ఖండ కార్యవహ వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, హనుమాన్ దీక్ష గురు స్వాములు ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్ భంటు,అనుమల్ల సత్యనారాయణ, నవీన్, కుందురి రేవంత్, కమలాకర్, గుజ్జుల కిరణ్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు రాజేందర్, గణేష్, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవరాం అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవరామ్ ఆధ్వర్యంలో ,పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో మార్చి 29వ తేదీ నాడు హైదరాబాదు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీని నందమూరి తారక రామారావు పేదవాడికి కూడు ,గూడు గుడ్డ అందాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు అవుతున్న పార్టీ ప్రతిష్టమైన కార్యకర్తలతో తెలంగాణలో బలంగా ఉన్న పార్టీ స్థిరంగా ఉన్న కార్యకర్తలు ఒక తెలుగుదేశం పార్టీకే ఉన్నారు. ఈనాడు తెలంగాణలో అధికారంలో లేకపోయినా ప్రతి గ్రామ గ్రామస్థాయిలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అలాగే ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన వెంటనే తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థలు వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలను తీవ్రమైన హింసలకు గురి చేస్తున్నది స్వయంగా చూసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పట్టి వారి వ్యవస్థలను కూకటి వేళ్ళతో పెకిలించి బీసీ ఎస్సీ ఎస్టీలకు స్వేచ్ఛ కల్పించినాడు. ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ రామ్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ,పార్టీ మండల అధ్యక్షులు గర్వందుల రవి గౌడ్, రాచర్ల సురేష్, రాగల్ల శంకర్ రజక ,ఊటుకూరి సుధాకర్ రెడ్డి ,కొప్పుల స్వామి, భోజనపు భూపతి, ఈర్ల తిరుపతి , నల్ల మాణిక్యం ,సాన స్వామి, కందుకూరి తిరుపతి పాల్గొన్నారు.

## జగిత్యాల క్లబ్ సెక్రటరీగా రమేష్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల క్లబ్ సెక్రటరిగా జిల్లా కేంద్రంలోని నాలుగ వార్డుకు చెందిన పులి రమేష్ ఆదివారం ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించున్నారు. హోరా హోరిగా జరిగిన ఎన్నికల్లో పలువురు విజయం సాధించారు. జాయింట్ సెక్రటిరిగా బొడ్ల జగదీష్, ట్రెజరర్‌గా పేరాల వెంకటేశ్వర్ రావు, స్పోర్ట్స్ సెక్రటరీగా గంగిలి శశికాంత్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే ఎంసి సభ్యులుగా అనుమల్ల సంజయ్ సామ్రాట్, బద్దం గంగారెడ్డి, కోరండ్ల అనంత రెడ్డి, నీలగిరి వెంకట రమణ, తాడెపు వెంకట రమణ, తిరుపురం సాయి కృష్ణ, తుమ్మన పెల్లి రఘు, పుప్పాల నర్సింగరావులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు షాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సుజోక్ థెరపీతో వెన్నుముక సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/మల్లపూర్ :** ఎలాంటి మందులు లేని వైద్య విధానం సుజుకి థెరపీ ద్వారా వెన్నుముక సమస్యల కు సత్వరమే పరిష్కారం దొరుకుతుందని డాక్టర్ ఆచార్య బల్లేపల్లి శశికాంత్ శర్మ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కనక సోమేశ్వర కొండ కింద వెన్నుముక సమస్యలపై శ్రీ నాడి యోగ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కాగా 80 మంది వెన్నుముక ఇతర సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లకు మందులు లేని వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష సేవాసమితి స్వాములు తదితరులున్నారు.

## కొండగట్టు లోగుర్తు తెలియని మృత దేహం లభ్యం



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో గుర్తు తెలియని మృత దేహం ఆదివారం లభ్యం అయినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొండగట్టు బస్ స్టాండ్ లో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహిస్తుండగా బిక్షాటన చేసుకునే గుర్తు తెలియని మృత దేహం కనిపించడం తో పంచాయితీ కారో బార్ రాజేశ్వర్ కు సమాచారం అందించడంతో అతను మల్యాల పోలీసులకు పిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.చని పోయిన వ్యక్తి వయసు 55 సంవత్సరాలు ఉంటుదని,అతని వివరాలు తెలియాల్సివుంది అని తెలిపారు.

## మెట్‌పల్లి పట్టణ స్లమ్ సమాఖ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** స్త్రీనిధి 13వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించగా 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యాపార నిర్వహణ, రుణాల తిరిగి చెల్లింపులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పట్టణ సమాఖ్యగా రాష్ట్రవ్యాప్తంగా మెట్‌పల్లి పట్టణ స్లమ్ సమాఖ్య (మెట్‌పల్లి పురపాలక సంఘం) ఎంపిక కావడం విశేషం.ఈ అవార్డును హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, సంబంధిత అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మెప్మ సహాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, పట్టణ మిషన్ సమన్వయకర్త సోమిడి శివ కుమార్, సమాఖ్య అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మి ,స్త్రీనిధి నిర్వాహకురాలు గంగాజల అవార్డును స్వీకరించారు.ఈ విజయంతో మెట్‌పల్లి పట్టణ సమాఖ్య రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

డిఎస్‌పి సాధన కమిటీ డిమాండ్

**ప్రజాపక్షం/ఉట్నూర్‌:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉట్నూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు డిఎస్పీ సాధన కమిటి జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సోమేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ఈ నిరసన ప్రదర్శన కొనసాగుతుందని, అనంతరం కార్యాలయం ముందు మహా ధర్నా చేపడతామని వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు, డిఎస్పీ అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉపాధ్యాయ నియామక ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు.

# చదువుకోవడానికి వయస్సు అడ్డు కాదు

మండల విద్యాధికారి ఆశన్న



**ప్రజాపక్షం/ఉట్నూర్‌:** చదువుకోవాలనే తపన ఉంటే వయస్సుతో నిమిత్తం లేదని ఉట్నూర్ మండల విద్యాధికారి ఆశన్న అన్నారు. మండలంలోని లక్కారం ఎంపిపిఎస్ పాఠశాలలో ఆదివారం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, అక్షరాస్యతతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని నిరక్షరాస్యులైన మహిళలు, వయోజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారి విద్యావంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది, వయోజన విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మ టీచర్స్ యూనిటి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్‌:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో ఆదివారం ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సాయిరి శ్రీకాంత్, పిఆర్‌టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యని ప్రజాస్వామికరించాలన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం అన్ని సంఘాలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటియు జిల్లా కన్వీనర్ ఎల్మల నరేష్, కో కన్వీనర్ బొర్రా నగేష్, జిల్లా బాధ్యులు పెంటపర్తి ఉశన్న, రామగిరి అశ్విని, అన్నెల ఆదేల్లు, రావర్ల నారాయణ, గాజుల నరేష్, పిఆర్‌టియు టిఎస్ జిల్లా నాయకులు ముజీబ్ పాల్గొన్నారు.

# నర్వ గ్రామంలో కుస్తీ పోటీలు



**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. గ్రామంలో ఆదివారం మత్తడిపోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామసర్పంచు గొట్టం అనసూజ నర్సింలు ఆధ్వర్యంలో మహిళలు తమ ఇంటి వద్ద నైవేద్యాలను తయారు చేసుకుని వాటిని బోనంలో ఉంచి బోనాలను తలపై ఎత్తుకుని డప్పుచప్పుళ్ళ నడుమ బోనాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద గ్రామపెద్దల సమక్షంలో కుస్తీ పోటీలు నిర్వహించగా నిజాంసాగర్ నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు, పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి మల్లయోధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుస్తీపోటీల్లో తలపడ్డారు. 10 రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీలలో 500ల రూపాయలా వరకు కొనసాగింది. చివరి కుస్తీలో విజేతగా నిలిచిన మల్లయోధునికి నర్వ గ్రామానికి చెందిన ముప్పిడి రాములు గుప్తా జ్ఞాపకార్ధం వారి కుమారుడు రాంప్రసాద్ 5 తులాల వెండి కడియం బహుకరించారు. ఉపసర్పంచు చింతల దుర్గానరేష్, గ్రామపెద్దలు సతీష్, గొల్ల గోపాల్, చింతల దుర్గాప్రసాద్, సిరిగిరి గంగారాం, డాకయ్య, పవన్, గొల్ల బాలరాజ్, కాయితి శీను, కారోబార్ ప్రభాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం

పిచ్చిమొక్కలతో వాహనదారుల ఇబ్బందులు



**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం ఉండం గ్రామం నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే అంత రాష్ట్ర రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, పొదలు దట్టంగా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం తలమడుగు, కొత్తూరు, సుంకిడి, కూచులపూర్, సాయిలింగి గ్రామాల ప్రజలతో పాటు మహారాష్ట్ర నుండి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా ఘాట్ రోడ్డులోని మూల మలుపుల వద్ద చెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలోనూ ఈ పొదల కారణంగానే పలువురు ప్రమాదాలకు గురైనట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రమాదకరమైన మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించాలని కోరుతున్నారు.

# ఆదిలాబాద్‌లో మాల వధూవరుల పరిచయ వేదిక



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్‌:** జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మాల సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం మాల వధూవరుల పరిచయ వేదికను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుండి మాల సామాజిక వర్గానికి చెందిన అవివాహిత యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ వివాహం అనేది జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. పెళ్లయిన తర్వాత దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకుని, పరస్పర నమ్మకంతో మెలగాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకే గొడవ పడకుండా, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. అవగాహన లోపం కారణంగానే నేటి కాలంలో అనేక జంటలు విడాకుల వైపు వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వధూవరులు సహనంతో జీవిస్తూ ఆదర్శవంతమైన కుటుంబాన్ని నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్, గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న, అసోసియేషన్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న, పరిచయ వేదిక కన్వీనర్ సింగిరి అశోక్, మేదరి స్వామి, దాసరి బాబన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, గడుగు నరేందర్ పాల్గొన్నారు.

# ఉత్తమ కళాశాల అవార్డు గ్రహీత బుద్ధిరాజ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ఉత్తమ కళాశాల అవార్డును అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్‌ను ఆదివారం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అభినందించారు. శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్లు అభినందించారు. హెచ్‌ఎం టీవీ, హ్యాన్స్ ఇండియా పత్రికల యాజమాన్యం ఆధ్వర్యంలో పలు అంశాల్లో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఎంపిక చేసి శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అవార్డు అందజేయడం గొప్ప విషయమన్నారు.



# ఉచిత హెల్త్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** నిహ చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది ఆదివారం భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్ గ్రామంలో సర్పంచ్ రాచకొండ విష్ణువర్ధిని శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించారు. మెగా వైద్యశిబిరం రక్తదాన శిబిరం పిల్లలకు, పెద్దలకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశామని డాక్టర్ ఎంవి రెడ్డి తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యమే మాకు శ్రీరామరక్ష అని, ప్రజలు ఉచిత క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విష్ణువర్ధిని శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ శిబిరంలో సిబ్బంది విశాల్, తరుణ్, క్రాంతి, శేఖర్, వీడీసీ సభ్యులు, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో ఐస్‌క్రీం విక్రయాలపై నిషేధం

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** మహ్మద్‌నగర్ మండలంలోని తెల్లాపూర్ గ్రామంలో ఐస్‌క్రీం విక్రయాలపై నిషేదం విధిస్తున్నట్లు గ్రామ సర్పంచు వెల్లట్ల మేఘన తెలిపారు. ఈ వేసవికాలంలో గ్రామంలోనికి ఐస్ విక్రయదారుల నుండి చిన్నారులు ఐస్‌క్రీంలు కొనుగోలు చేసి నారోగ్యం బారిన పడకుండా వారి ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గ్రామ ప్రారంభంలో ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేయించడం జరిగిందని సర్పంచు వెల్లడించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన కథనం ప్రకారం వడ్డేపల్లికి చెం దిన కుంటోళ్ళ సాయిలు (50) తన ఇంట్లో పురుగుల మందు సేవించగా అతన్ని కుటుంబీకులు గమనించి హుటాహుటీనా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5.20 గం.లకు చనిపోయినట్లు పేర్కొన్నాడు. తన తల్లి అనారోగ్యంగా ఉండడం, తాను ప్రేమ వివాహం చేసుకుని ఎలాంటి పని చేయకుండా ఇంటివద్ద ఖాళీగా ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో తన తండ్రి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుమారుడైన కుంటోళ్ళ మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# లోక్ అదాలత్‌కు భారీ స్పందన 5399 కేసుల పరిష్కారం

**ప్రజాపక్షం/మావల:** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రికార్డు స్థాయిలో 5399 కేసులు పరిష్కారమైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. "రాజీమార్గమే రాజమార్గం" అన్న నినాదంతో కక్షిదారులు పరస్పర అంగీకారంతో వివాదాలను ముగించుకున్నారని పేర్కొన్నారు. ఐపీసీ కేసులు 423, ఈ పెట్టీ కేసులు 1017, డ్రంక్‌అండ్ డ్రైవ్ 3812 కేసులకు గాను రూ. 3813000 జరిమానా, ఎక్సైజ్ కేసులు 147 కేసులకు గాను రూ. 735000 జరిమానా, సైబర్ క్రైమ్ 49 కేసుల్లో బాధితులకు రూ. 995846 తిరిగి వచ్చేలా కోర్టు ఉత్తర్వులు, పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొట్లాటలు, బార్యాభర్తల వివాదాలు, వేధింపులు, ఇతర క్రిమినల్ కేసులను మొత్తం కేసులు 5399 పరిష్కారమైనట్లు తెలిపారు. లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి, డీసీఆర్బీ సిఐ అంజమ్మ, ఎస్సైలు దివ్యభారతి, హాకీం, కోర్టు డ్యూటీ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాగిర్యాల్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ కొనసాగుతున్న తరుణంలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ హెచ్‌బి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, సర్పంచ్ ప్రసాద్ తెలిపారు. అశ్విని, సుదర్శన్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పనులు వేగవంతం

తహసీల్దార్ మధుకర్

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ2025 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తహసీల్దార్ మధుకర్ తెలిపారు. ఆదివారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం సర్జుల్ నగర్ గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్లు 12, 13, 14, 15, 16, 17, 18లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో (బిఎల్‌ఓ) కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఓటర్ల మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ కార్యక్రమాలను బిఎల్‌ఓలు ఇంటింటికీ పర్యటిస్తూ నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పౌరులు తమ ఆధార్, చిరునామా వివరాలను ఖచ్చితంగా అందించి సహకరించాలని, తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయడం ప్రజాస్వామ్యానికి కీలకమని వివరించారు. 18 ఏళ్ల నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, పేర్లు లేదా చిరునామాల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దుకోవాలని కోరారు. మండలంలోని ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జీవనరేఖగా 108 సేవలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడుతున్న 108అంబులెన్స్ సేవలు నిజామాబాద్ జిల్లా ప్రజలకు నిజమైన జీవనరేఖగా మారాయి. జిల్లా వ్యాప్తంగా నిరంతరం అందుబాటులో ఉంటూ, వేలాది మందిని సకాలంలో ఆస్పత్రులకు చేర్చి ప్రాణపాయం నుంచి తప్పిస్తున్నాయి.

### ఆత్యవసర వేళ.. అభయహస్తం

జిల్లాలో ప్రస్తుతం 28అంబులెన్స్ వాహనాలు 24గంటల పాటు అందుబాటులో ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీ స్త్రీల అత్యవసరాలు, శ్వాసకోశ సమస్యలు, గుండెపోటు(కార్డియాక్) స్ట్రోక్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ వాహనాలు క్షణాల్లో స్పందిస్తున్నాయి. గత ఏడాది కాలంలోనే జిల్లా వ్యాప్తంగా 34,155మంది రోగులకు ఈ సేవల ద్వారా తక్షణ వైద్యం అందించటే వీటి ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు..

### అత్యాధునిక వైద్య పరికరాలతో మినీ ఐసియూ..

### ఎన్.జనార్ధన్ ప్రోగ్రామ్ మేనేజర్

అంబులెన్సుల్లో కేవలం రవాణా సౌకర్యమే కాకుండా రోగి ప్రాణాలను నిలబెట్టే అత్యాధునిక పరికరాలు ఉన్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎన్.జనార్ధన్ తెలిపారు. ఆక్సిజన్ సిస్టమ్, ఏఈడీ, సక్షన్ యంత్రం, వార్మర్, లారింగోస్కోప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

### సుశిక్షితులైన సిబ్బంది....

శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్లు వాహనంలో ఉండి, ఆస్పత్రికి చేరేలోపే ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. ప్రతి కాల్‌ను అత్యవసరంగా పరిగణించి, అతి తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవడమే మా లక్ష్యం. మా టీమ్ నిరంతరం అప్రమత్తంగా ఉండి సేవలు అందిస్తుంది.

### గ్రామీణ ప్రాంతాల్లోనూ వేగవంతమైన స్పందన...

### ఈఎంఈ స్వరాజ్

నగర ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా 108సేవలు సమర్థవంతంగా అందుఉన్నాయని, గర్భిణీలకు డెలివరీ సమయాల్లో, ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో వైద్యం అందేలా చూడటంలో 108 కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పలువురు ఈఎంటీలు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ, సరైన సమయంలో ఆస్పత్రికి చేర్చడం వల్ల అనేక కుటుంబాల్లో వెలుగులు నింపగలిగామని సంతోషం వ్యక్తం చేశారు.

### ప్రాణాలు కాపడటమే మా లక్ష్యం...

### పైలట్ కేశవ్ కుమార్

బాధితుల నుంచి ఫోన్ కాల్ రాగానే మామదిలో మెదిలోది వారి ప్రాణాలు కాపడటం మాత్రమే. సంఘటన వివరాల ఆధారంగా వేగంగా ఘటన స్థలానికి చేరు




కొని, సురక్షితంగా ఆస్పత్రికి తరలించడమే మా లక్ష్యం. ఆ సమయంలో వాహన వేగంను అదుపులో ఉంచుకొని ప్రాణాలు కాపాడేందుకు శాయశక్తులా కృషి చేస్తాం. ఇలా 108ల ద్వారా ఒక్క ఏడాదిలోనే 34వేలకు పైగా ప్రాణాలు కాపాడాము.

### అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయాలి.. అధికారుల విజ్ఞప్తి...

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా 108 నంబర్‌కు కాల్ చేయాలని అధికారులు కోరుతున్నారు. సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇస్తే అంబులెన్స్ మరింత వేగంగా చేరుకునే అవకాశం ఉంటుందని సూచించారు. నిజామాబాద్ జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ 108సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి.



## ఏఐపికేఎంఎస్ రాష్ట్ర కోశాధికారిగా కిషన్ ఎన్నిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహా సభలలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారిగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలానికి చెందిన జి.కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకెఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగగా ఏకగ్రీవంగా మోర్తాడ్ మండలానికి చెందిన కిషన్ ను రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకులుగా కొనసాగుతూ వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం కోసం కృషి చేస్తున్న కిషన్ మహాసభలలో కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కూలీల పరిస్థితి కనీస కూలీలు లేకపోవడం వల్ల ఆగమ్య గోచరంగా మారిందన్నారు. నేడు వ్యవసాయాన్ని నమ్ముకున్న వారు భూముల నమ్ముకొని వ్యవసాయ కూలీలుగా మారి వలసలకు వెళ్లాల్సినటు వంటి దుస్తితి నెలకొందన్నారు. వ్యవసాయ కూలీలకు కడుపు నిండా తిండి, కనీస వైద్య సౌకర్యాలు ఉండటానికి ఇళ్లు లేనటువంటి దీనస్థితిలోకి పాలకులు నెట్టి వేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడానికి వ్యవసాయ కూలీలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అనునత్యం వ్యవసాయ కూలీల సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

## నేడు జాన్కంపేట్ సోసైటీలో మహాజన సభ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ సోసైటీ మహాజన సభ నేడు ఉదయం 10.30 గంటలకు సోసైటీ ఆవరణలో నిర్వహించనున్నట్లు సోసైటీ సెక్రెటరీ గంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా పర్సన్ ఇన్‌ఛార్జి ఛైర్మన్ సరళాదేవి హాజరు కానున్నారని, కావున ఈ మహాజన సభకు సోసైటీ సంఘ సభ్యులు, మాజీ ఛైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## భారతదేశానికి హిందూ ధర్మమే ప్రాణం

### శ్రీశ్రీశ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సమాజంలో హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని శ్రీలింగేశ్వర గుట్ట ఆశ్రమం శ్రీశ్రీశ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్ అన్నారు. ఆదివారం రాత్రి ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్ మొదట పాఠశాలలో సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి ర్యాలీగా సభాస్థలి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. హిందూ ధర్మం చాలా పవిత్రమైనదని, అందుకే భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం గొప్పదని చెప్పారు. అటువంటి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మనదేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలని లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ స్థాపించడం జరిగిందని చెప్పారు. హిందూ ధర్మం సంస్కృతి సనాతనమైనది. అది కేవలం గతం కాదు, ఈ దేశపు వర్తమానం, అలాగే భవిష్యత్తు కూడా. నేటి వేగవంతమైన ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ, ఐక్యమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఏంతో ఉందన్నారు. ఈ నేపథ్యంలో మన గ్రామాల్లో బస్తీలో జరిగే హిందూ సమ్మేళనాలు కేవలం వేడుకలు మాత్రమే కాదు, అవి మన సంఘటనా శక్తిని చాటే విజయ గీతికలు అని పేర్కొన్నారు. హిందూ సమాజాన్ని ఏకం చేయడం, దేశ వ్యాప్తంగా ధర్మం పట్ల అవగాహన కల్పించడం ఈ హిం దూ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశ్యమని ఉద్ఘాటించారు. హిందూ దర్మాన్ని పాటిస్తూ గురు పరంపరలో నడవాలన్నారు. ప్రతీ మాతృమూర్తి శివాజీ మహారాజ్ తల్లి జిజియా బాయిలాగా తయారు కావాలన్నారు. ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలకు దేవాలయాలకు వెళ్లే విధంగా మార్గం చూపించాలన్నారు. ధర్మం, సమాజ హితానికి, స్త్రీల పట్ల గౌరవం చూపాలన్నారు. అనంతరం ప్రముఖ సిని గేయ రచయిత శ్రీమన్నారాయణ చారి, తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్, రాష్ట్ర సేవికా సమితి ప్రచారిక సిందూ దీదీ, గ్రామ సమ్మేళన సమితి అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ వక్తలు ప్రసంగించారు. హిందూ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి ఉప మండలం ఠాణాకలాన్, మంగల్ పహాడ్, వడ్డేపల్లి, ధర్మారం గ్రామాల నుంచి హిందూ బంధువులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, బిజెపి విహెచ్‌పి, హనుమాన్ స్వాములు, ఐదు గ్రామాల మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన పొద్దుటూరి రాజేంధర్ రెడ్డి (52) మెకానిక్ వృత్తి చేసుకు ంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.బుధవారం ద్విచక్ర వాహనాన్ని అతివేగం,అజాగ్రత్తగా నడిపి తనకు తాను సాయిబాబా గుడి వెనకాల ద్వారం వద్ద గల శిలాఫలకానికి ఢీకొని మెడపై తీవ్ర గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ లో అత్యవసర చికిత్స నిమిత్తం బైంసా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు సమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి వైద్యుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని కటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## నేడు వారసంత వేలం పాట

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించబడే వారసంతకు సోమవారం ఉదయం 10 గంటలకు,వేలంపాటను నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి షఫి,గ్రామ సర్పంచ్ జాదవ్ సుగంధబాయిరమాధవరావు పటేల్,ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో జరిగే ఒక్క సంవత్సరానికి గాను నిర్వహించే వారసంత వేలంపాటలోఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను నిర్ణీత సమయానికి ముందు నమోదు చేసుకోవానలి సూచించారు.

## యువతే దేశ భవిష్యత్తు మీ శక్తి సామర్థ్యాలే సమాజాభివృద్ధి

### యువత మత్తు దపార్థాలకు దూరం

### పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వాహణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** యువతే దేశానికి భవిష్యత్ మీ శక్తి, సామర్థ్యాలే సమాజాభివృద్ధి అని నిజామాబాద్ సీపీ సాయిచైతన్య అన్నారు. ఆదివారం బైపాస్ చౌరస్తాలో నిజామాబాద్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. 2కె రన్ బైపాస్ చౌరస్తా నుండి ఐడీఓసీ కార్యాలయం వరకు నిర్వహించటం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ సాయిచైతన్య, హాజరైటుకె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత సన్మార్గంలో నడవాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని 'సే నో టు డ్రగ్, ఎస్ టు లైఫ్' అన్న సందేశంతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశంతో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు డ్యాన్స్‌లు, నాటకాల రూపంలో యువత మాతృవ్యాలకు అలవాటు పడితే ఆ పర్యవసానాలను చూపించటం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యువతే దేశానికి భవిష్యత్తు మీలో ఉన్న శక్తి, సామర్థ్యాన్ని సరైన దారిలో వినియోగిస్తే మీరు మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం




క్రీడలు, వ్యాయామం చాలా అవసరం. అలాంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. ఇటీవల కాలంలో యువతలో చెడు అలవాట్లు పెరుగుతున్నాయని ముఖ్యంగా డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరమన్నారు. ఒకసారి డ్రగ్స్‌కి అలవాట్లలో పడితే బయట పడటం చాలా కష్టం. ప్రతిఒక్కరితో సే నో టు డ్రగ్స్, ఎస్ టు లైఫ్ అని అనిపించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్సైలు ఎండి. షరీఫ్, ఆనంద్, సాగర్, సిబ్బంది గిరిరాజ్, సిఎస్ఐ కాలేజీ, వివేకానంద హైస్కూల్, ప్రభుత్వ డైట్ కాలేజీ, ఎస్సీ హాస్టల్, డీఎస్ టెక్నాలజీ మొదలగు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాస్ అక్షరాస్యత పరీక్షలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిరక్ష్యరాస్యతను నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పంతో చేపట్టిన ఉల్లాస్ అక్షరాస్యత పరీక్షలు ఎడపల్లి మండలంలో ఆదివారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ పరీక్ష కేంద్రాలకు నూతన అక్షరాస్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల ఐకెపి ఎపిఎం రాజేందర్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించి వెయ్యి మందికి పైగా నిరక్షరాస్యులను గుర్తించినట్లు తెలిపారు. వారందరినీ అక్షరాస్యులుగా మార్చే క్రమంలో భాగంగానే ఈ పరీక్షను నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. పరీక్ష పూర్తియిన వెంటనే పత్రాలను దిద్ది వచ్చిన మార్కులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఎపిఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్పీ క్యాంపు, ఠాణాకలాన్, అంబం, మంగళ్పాహాడ్ గ్రామాల సర్పంచులు, సీసీ సాయిలు, వీవోఏ లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బోథ్ రజక సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడు కందుల గంగన్న,ఉపాధ్యాక్షుడిగా మంచి కుంట లచ్చన్న,కోశాధికారి మంచి కుంట సంతోష్,సంఘ సభ్యులు బండి నారాయణ రజక సంఘం సభ్యుతందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## లోకేశ్వరంలో నిరక్షరాస్యులకు విల్లాస్ పరీక్షలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పరీక్షలు ఆదివారం రోజున నిరక్షరాస్య మహిళలచే పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం భోజన్న ,ఎంఈఓ చంద్రకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పరీక్షలను పరిశీలించడం జరిగింది.డ్వాక్రా మహిళలకు చదవు రావాలని తమ పేరుతో పాటు పేపర్‌తో పాటు మరిన్ని అంశాలు చదివేందుకు కృషి చేయడం జరుగుతుందని నిరక్షరాస్యత నుండి అక్షర జ్ఞానం పొందాలని మహిళలు విముక్తి పొందాలని ప్రతి ఒక్కరికి చదువు రావాలని ఉల్లాస్ కార్యక్రమ విశిష్టత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు మహేందర్ రాజేశ్వర్ శ్రీనివాస్ సుకుమార్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి



**ప్రజాపక్షం/బైంసా :** ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సహకారం తో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు పాటు పడతానని దేగాం సర్పంచ్ సిరం సుప్మరెడ్డి అన్నారు.ఆదివారం దేగాం గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉందన్నారు.ప్రతి పేదవాడి కి స్వంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వ హయంలో పదేళ్ల లో ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు.అర్హులందరికీ దశల వారిగా ఇట్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివాజీ తో పాటు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి భక్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో నిర్వహించే శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మాజీ జెడ్పిటిసి సముద్రాల సరిత రాజన్న కోరారు. ఏప్రిల్ 2వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు గ్రామ హనుమాన్ విగ్రహం వద్ద నుంచి మహా శోభా యాత్ర ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలని వారు పిలుపునిచ్చారు. శోభాయాత్ర అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# ఆల్ఫా కరికులం హైపాత్ పుస్తకాల ఆవిష్కరణ

### ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపెల్లి కిషన్ రావు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** విద్యార్థుల భవిష్యత్తుకు నూతన దిశానిర్దేశం చేసేందుకు ఆల్ఫా కరికులం హైపాత్ పుస్తకాలు ఎంతో దోహదపడతాయని ట్రస్మా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపెల్లి కిషన్ రావు తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని విద్యాధరి పాఠశాలలో ఆదివారం నూతన విద్యా విధానం ప్రారంభోత్సవం, తల్లిదండ్రుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. లక్నో నుండి విచ్చేసిన విద్యా నిపుణులు బుష్రా రషీద్ ఖాన్, ప్రజ్ఞ మిశ్రాతో కలిసి ఆయన ఈ నూతన కరికులం పుస్తకాలను లాంఛనంగా ఆవిష్కరించారు. ఆధునిక కాలానికి అనుగుణంగా రూపొందించిన ఈ విద్యా విధానం విద్యార్థుల ఆలోచనా శక్తిని, ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. విద్యాభివృద్ధికి విద్యాధరి పాఠశాల చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. అనంతరం నూతన విద్యావిధానంపై అవగాహన కల్పించిన లక్నో ట్రైనర్లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థులు ప్రదర్శించిన ముగింపు నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తిరుపతి చారి, డికొండ సంజయ్ కుమార్, గణేష్ బిస్వాస్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ రాజేశంకు నల్ల వజ్రం పురస్కారం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ రిపోర్టర్, తెలంగాణ ఉద్యమకారుడు భాస్కర్ల రాజేశం నల్ల వజ్రం పురస్కారం అందుకున్నారు. ఆదివారం గోదావరిఖనిలో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాల వేడుకలో ఈ అవార్డును ప్రధానం చేశారు. జాతీయ ఎస్‌సి మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ సభ్యుడు వడ్డెపెల్లి రాంచందర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. గత ముప్పై ఏళ్లుగా జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమంలో జెఏసి కోకన్వీనర్ గా రాజేశం అందించిన సేవలను గుర్తించి ఈ గౌరవం కల్పించారు. తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకె రాజేశంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బండి రమేష్, కళాకారుడు గజ్జెల్లి రాజలింగు పాల్గొన్నారు.

# ఘనంగా సింగరేణి కార్మికుల క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్‌ఆర్‌పి 3, 3ఎ ప్రాంతాలకు చెందిన సింగరేణి కార్మికులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. కారకూరి మనోజ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీలకు మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు ఐఎన్‌టియుసి యూనియన్ తరపున అభినందనలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, ప్రాణహిత స్టేడియంలో ఏర్పాట్లు చేసిన సింగరేణి అధికారులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్ రావు, గరిగే స్వామి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రౌతు సత్యనారాయణ, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## బొగుడగూడలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ మండలంలోని దరోగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొగుడగూడలో సిసి రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలో చాలా కాలంగా రోడ్లు లేక వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ఉపాధి హామీ పథకం కింద ఆరు లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన రెండు రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనులు నాణ్యతతో పూర్తయ్యేలా స్వయంగా పర్యవేక్షణ చేస్తానని, గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సౌందర్య శేఖర్, సువర్ణ విలాస్, నాయకుడు హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా ఆకారం రమేష్ నియామకం



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణానికి చెందిన ఆకారం రమేష్ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా నియమితులయ్యారు. గతంలో ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ విభాగాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ముఖ్యంగా గత ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విజయం కోసం రమేష్ విశేషంగా కృషి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్వకేట్ అర్చనకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ ట్రెజరర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అడ్వకేట్ చెన్నబోయిన అర్చనను ఆదివారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపాజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు యటకరి సాయన్న మాట్లాడుతూ..సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.అర్చన వంటి విద్యావంతులు ఉన్నత పదవుల్లోకి రావడం హర్షణఈయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న,ఉపాధ్యక్షుడు కల్లూరు సుధాకర్,గౌరవ సలహాదారులు అడ్వకేట్ గొడుగు గంగాధర్,నాయకులు చిట్యాల మహేందర్,అనిల్,రాజేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత,గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే సహించం : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్:** అసెంబ్లీ లో జరుగతున్న చర్చలో భాగంగా సీనియర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డు పడి అవమానించడం సరికాదని హు జురబాద్ ఎమ్మెల్యే తీరు కు మాస్ వార్నింగ్ ఇస్తూ ప్రసంగించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,దళిత గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే ఊరుకోమని,మేము ఉద్యమాల నుండి వచ్చిన వాళ్ళమని భయపెడితే భయపడమని,గత పదేండ్లు బిఆర్ఎస్ చేసిన అక్రమాల పైన మా ప్రభుత్వం సీబీసీఐడీ వేసి మిమ్మల్ని తొక్కడం ఖాయమని,మళ్ళీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.అక్రమార్కుల అంతు చూస్తుందని అంటూ ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడారు.సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వయసు కన్నా విలువ ఇవ్వకుండా మాట్లాడడం సరైన చర్య కాదని అలాంటి మాటలు బిఆర్ఎస్ నాయకులకు వస్తాయని పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాల మాట్లాడితే అవేశపడటం ఏంటని దళిత గిరిజన నాయకులను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## బార్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తా ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ బార్ అసోసియేషన్ కి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన అధ్యక్షుడు బార్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో బార్ అసోసియేషన్ అభివృద్ధికి సహకారం అందిస్తాని హామీ ఇచ్చారని బార్ అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,డిసిసి ఉపాధ్యక్షుడు న్యాయవాది రాజురా సత్యం,ఏజీపీ ఆసిఫ్ అలీ,సీనియర్ న్యాయవాది వెంకట మహేంద్ర ,బక్క శెట్టి కిషోర్,బాశెట్టి శివ,షబ్బీర్ పాష,పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే పల్లె భవిత సర్పంచ్ మల్లేష్ యాదవ్

### ఉచిత ఆర్యోగ శిబిరానికి విశేషా స్పందన..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని రాజురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున పరవస్తూ పౌండేషన్,నర్సమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన,వైద్య శిబిరానికి వచ్చిన డాక్టర్లు ఈ సందర్భంగా ఆర్థోపెటిక్ ఈసీజీ డెంటల్,కార్డియార్డ్ పరీక్షలు చేయడంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశమని,గ్రామంలో గల ప్రజలకు ఎలాంటి జబ్బులన్న,తన దృష్టికి తీసుకొస్తే సహా సహకారాలు అందజేస్తానని సర్పంచ్ చేగంటి మల్లేశ్ యాదవ్ తెలిపారు.అంతకు ముందు వైద్యులతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంబించారు.

## కొత్తపేటలో సిసి రోడ్డు పనుల ప్రారంభం

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం 18 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామంలోని 3, 4వ వార్డుల్లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ దినేష్ నాయక్ పవార్ ఆదివారం ప్రారంభించారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతతో పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మర్సుకోల సుకదేవి, జాదవ్ శిరీష, పూదరి భీమేష్, అయుబ్ ఖాన్, రాజేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి కరపత్రాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను సమానత్వ భావంతో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని దీక్ష భూమి వద్ద జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. జయంతి ఉత్సవాల్లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ, సిర్పూర్ తాలూకా సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రత్యేక పన్ను కౌంటర్లు

### మున్సిపల్ కమిషనర్ తిరుపతి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆస్తి, నీటి పన్నుల చెల్లింపు కోసం రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఆదివారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో ఈ కౌంటర్లను ప్రారంభించారు. మార్చి 31వ తేదీలోపు ప్రజలు తమ పన్ను బకాయిలను చెల్లించాలని ఆయన సూచించారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నగర కేంద్రంలోనే ఈ సదుపాయం కల్పించడం వల్ల ప్రజలకు సమయం ఆదా అవుతుందని తెలిపారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో పట్టణంలో రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్య నుండి గ్రామాలకు ఉపశమనం

**ప్రజాపక్షం / పెంచికలపేట :** పెంచికలపేట మండలంలోని మారుమూల గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చొరవతో పరిష్కారం లభించింది. జిల్లెడ, మురళిగూడ ప్రాంతాల్లో తాగునీటి కొరతపై ఇటీవల అసెంబ్లీలో గట్టిగా స్వరం వినిపించిన ఎమ్మెల్యే, సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన మూడు బోర్లు వేయించారు. దీంతో ఏళ్ల తరబడి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# బెట్టింగ్‌లకు యువత దూరంగా ఉండాలి

### రెబ్బెన ఎస్ఐ వెంకటకృష్ణ




**ప్రజాపక్షం / రెబ్బెన :** యువత ఐపిఎల్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని రెబ్బెన ఎస్ఐ వెంకటకృష్ణ సూచించారు. ఐపిఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత ఎటువంటి బెట్టింగ్‌లకు పాల్పడకూడదని ఆయన హెచ్చరించారు. బెట్టింగ్‌ల వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఐపిఎల్ బెట్టింగ్‌ల వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా అది ఒక వ్యసనంలా మారి మనిషిని పూర్తిగా నాశనం చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ ఉండాలని, విద్యార్థులు తప్పుడు మార్గంలో వెళ్లకుండా వారు చేసే పనులపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వంటివి చట్టరీత్యా నేరమని, వీటికి యువత దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత చదువులతో పైకి రావాలని ఆకాంక్షించారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డ్వాక్రా మహిళల్లో అక్షర వెలుగు



**ప్రజాపక్షం / తిర్యాని :** కొమురం భీమ్ జిల్లా తిర్యాని మండలంలో డ్వాక్రా మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చదువురాని మహిళలు తమ పేర్లు తామే చదువుకునేలా, సంతకాలు చేసేలా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా మహిళల అభ్యాసాన్ని అంచనా వేసేందుకు మండల వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 27 గ్రామ సంఘాల (విఓ) పరిధిలో సుమారు 800 మంది మహిళలు ఈ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యత సాధించడం వల్ల కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని వివరించారు. మహిళా స్వయం సాధికారత దిశగా ఇదొక మంచి ప్రయత్నమని కొనియాడారు. ఈ పరీక్షల నిర్వహణలో తిరుపతి, మల్లేష్, వెంకటేష్, విజయ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లక్ష్మీపూర్‌లో సిసి రోడ్డు పనుల ప్రారంభం



**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 4 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సర్పంచ్ చిన్ను ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ పనులు రాకపోకలను మరింత సులభతరం చేయనున్నాయని, ముఖ్యంగా వర్షాకాలంలో బురద సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రహదారి నిర్మాణం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా గ్రామాల్లో సదుపాయాలు మెరుగుపడుతున్నాయని, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అజయ్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెంటు, మాజీ సర్పంచ్ తుకారం, వార్డు సభ్యులు, గ్రామ పటేల్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### బెల్లంపల్లి సిఐ అనోక్, ఎస్ఐ ఆంజనేయులు

**ప్రజాపక్షం / కాసిపేట :** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత అడుగులు వేయాలని బెల్లంపల్లి సిఐ అనోక్ పిలుపునిచ్చారు. ఆదివారం కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి మైదానంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాసిపేట ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులుతో కలిసి ముత్యంపల్లి మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ అనోక్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా యువత భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలైన వారు నేరపూరిత ప్రవర్తనకు పాల్పడే అవకాశం ఉందని, ఈ వ్యసనం నుండి బయటపడటం అంత సులభం కాదని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, తద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల పరీక్షలు విజయవంతం

### మండలంలో 1123 మంది హాజరు

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. మహిళలకు అక్షరాస్యత పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక అభ్యాసంపై పరీక్షలు జరిగాయి. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన పరీక్షకు మండల వ్యాప్తంగా 1308 మంది మహిళలకు గాను 1123 మంది హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. జిల్లా కలెక్టర్, పిడి డిఆర్‌డిఓ ఆదేశాల మేరకు పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. సెర్ప్ సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణలో సహకరించారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి త్వరలోనే ప్రభుత్వం తరపున ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం / రెబ్బెన :** రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిసి వాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మాదాసు రవీందర్ ఆదివారం ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులు 4 లక్షల వ్యయంతో ఈ పనులను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీలో నీటి సమస్య ఉన్న వార్డుల్లో నూతనంగా బోర్‌వెల్ కూడా వేయించినట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నంది జగదీష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండలంలో ఆదివారం పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యగా ఈ అరెస్టులు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసులు నమోదైన వ్యక్తులను గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు అదుపు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరూ చట్టాన్ని అతిక్రమించకూడదని ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో నిర్వహిస్తున్న బంబార ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బెండరే కృష్ణాజీ ప్రారంభించారు. దివంగత కొబ్రాగాడే జైరాం జ్ఞాపకార్థం ఆయన మనుమలు, మనుమరాళ్లు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వేసవి ఎండల దృష్ట్యా క్రీడాకారులు, ప్రేక్షకులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఒక వ్యక్తి జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం పుణ్యకార్యమని ఆయన కొనియాడారు. ఈ చలివేంద్రం ద్వారా గ్రామం గుండా వెళ్లే ప్రయాణికులకు సైతం చల్లని తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఉప సర్పంచ్ ఝాడే సంతోష్, కొట్నాక వెంకట్ రావు, మాజీ ఉప సర్పంచ్ బోయిరే ప్రకాష్, మాజీ ఎంపిటీసీ పెట్కార్ వినోద్, జాడే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు డికొండ మహేష్, బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ఎంగలి రాకేష్ కుమార్, వార్డు సభ్యుడు శైలేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

**ప్రజాపక్షం / కాసిపేట :** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని మండల సర్పంచులు పేర్కొన్నారు. కాసిపేట క్రీడా మైదానంలో ఆదివారం ప్రారంభమైన కెఎంపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ఆదివాసీ భీం వారియర్స్ నూతన జట్టుకు సర్పంచులు క్రికెట్ యూనిఫామ్స్ అందజేశారు.భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని క్రీడా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యూనిఫామ్స్ అందుకున్న క్రికెట్ జట్టు సభ్యులు సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, మద్దిమడ సర్పంచ్ ఆడ దివ్య, వెంకటాపూర్ సర్పంచ్ పెంద్రం శంకర్, ముత్యంపల్లి సర్పంచ్ చహకటి సుగుణ, కాసిపేట సర్పంచ్ బాధావత్ నీల, క్రికెట్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) మండలంలో ఉల్లాస్ పరీక్ష విజయవంతం

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం ఎన్ఐఓసి ఉల్లాస్ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 750 మంది సంఘ సభ్యులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణను సెర్ప్ సిబ్బంది, ఎపిఎంలు, సిసిలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు విఓఎలను ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు ఎపిఎం మహేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా ముగిసిందని పేర్కొన్నారు.